వచ్చే జన్మలోనూ కుప్పంకు సేవ చేస్తా!

- భారీ 'చేరిక'లతో 'టిడిపి'శ్రేణుల్లో జోష్
- అంగన్‌వాడీ డిమాండ్లపై చంద్రబాబు హామీ

ప్రజాశక్తి - కుప్పం, గుడిపల్లి

'ప్రజాబలమే నా బలం .. రానున్నది మన ప్రభుత్వమే... ఏడుసార్లు అసెంబ్లీకి పంపించిన కుప్పం ప్రజలకు ఏమిచ్చి రుణం తీర్చుకోను... వచ్చే జన్మలోనూ కుప్పంకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆ దేవుని కోరుకుంటున్నా.. మీరంతా కలసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీతో టిడిపిని గెలిపించాలి.. మీరు అండగా ఉంటే మీ భవిష్యత్ నాది' అని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. వైసిపి హయాంలో అభివృద్ధి పడకేసిందన్నారు. ప్రతి పేదవాన్నీ ధనికులను చేసే బాధ్యత తనదన్నారు. కుప్పం నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండోరోజు గురువారం నియోజకవర్గ కార్యకర్తలతో ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బిసిఎన్ కల్యాణ మండపంలో కుప్పంకు చెందిన ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో వెయ్యిమంది కాంగ్రెస్ శ్రేణులతో కలిసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు దాదాపు 800 మంది టిడిపిలో చేరారు. గ్రూపు రాజకీయాలు చేస్తే సహించబోనని,మెజార్టీ పెంచుకునేలా శ్రేణులు కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మీరు అండగా ఉంటే 'మీ భవిష్యత్ నా బాధ్యత'

సాయంత్రం కుప్పం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో భారీ బహిరంగసభ నిర్వహించారు. ప్రజాబలమే తన బలమని, పేదవాళ్లను ధనికులుగా చేసి చూపిస్తానన్నారు. సంపద సృష్టించే సత్తా తనకు ఉందన్నారు. 'మీరు అండగా ఉంటే మీ భవిష్యత్ నాబాధ్యత' అని అన్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకూ హంద్రీనీవా కాల్వ ద్వారా నీళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. 2024లో అధికారం తమదేనని, ప్రతి ఒక్కరూ అక్రమ కేసులకు భయపడకుండా పార్టీ బలోపేతానికి పనిచేయాలన్నారు. సూపర్ సిక్స్ మినీ మ్యానిఫెస్టోతో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తానన్నారు. ఏడుసార్లు ఎంఎల్‌ఎగా గెలిపించి అసెంబ్లీకి పంపించిన ప్రజల రుణం ఏమిచ్చి తీర్చుకోనని భావోద్వేగంతో అన్నారు. మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం ప్రజలకు సేవ చేసే భాగ్యం ఇప్పించాలని భగవంతున్ని కోరుకుంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మునిరత్నం, కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్, త్రిలోక్, మాజీ జడ్‌పిటిసి బేటప్పనాయుడు, మండల అధ్యక్షులు బాబునాయుడు పాల్గొన్నారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద స్థానికుల నుంచి అర్జీలను స్వీకరించారు. రోడ్డుషోలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమం వద్దకు చేరుకున్న చంద్రబాబు తమ పార్టీ అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

సభకు హాజరైన టిడిపి నాయకులు, ప్రజలు

'కౌండిన్య' కన్నీరు పెట్టింది...

- మూడు ఏనుగులు మృతి
- రోడ్డు దాటుతుండగా ప్రమాదం

ప్రజాశక్తి- పలమనేరు:

అడవిలో ఉండాల్సిన గజరాజులు జనావాసాల్లోకి వచ్చి.. మృత్యువాత పడటం కలవరం పెడుతోంది. ఆహార వేటలో భాగంగా పంటపొలాల్లో సంచరిస్తున్న సమయంలో విద్యుదాఘాతానికి గురై మరణిస్తుంటే.. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లే మార్గంలో నేషనల్ హైవేల్లో వాహనాలు ఢీకొని మరి కొన్ని మృతి చెందుతున్నాయి. అటవీశాఖ నిర్లక్ష్యం ఏనుగులకు శాపంగా మారుతోంది. ఇందుకు నిదర్శనమే రోడ్డు ప్రమాదంలో మూడు ఏనుగులు మృతి చెందటం.

జిల్లాలోని పలమనేరు, కుప్పం నియోజకవర్గంలో విస్తరించిన అటవీ ప్రాంతాన్ని కౌండిన్య అభయ అరణ్యంగా కేంద్రప్రభుత్వం 1992లో గుర్తించింది. ఏనుగుల రక్షణకు సురక్షిత ప్రాంతంగా గుర్తించింది. పలు పథకాల కింద మొదట్లో నిధులు కేటాయించింది. అటవీ పరిధిలో గజరాజులకు కావలసిన తాగునీరు, ఆహారం, చెట్లు, మొక్కలు పెంపుదలకు నిధులు కేటాయించింది. అప్పట్లో అరకొర పనులు చేపట్టి లక్షలరూపాయలు అటవీశాఖ అధికారులు పాలకులు వెనకేసుకున్నారు. దీంతో పథకం లక్ష్యం దెబ్బతినింది.

తమిళనాడు, కర్ణాటక నుంచి వస్తున్న ఏనుగులు

తమిళనాడు నుంచి 24, కర్ణాటక నుంచి 16 ఏనుగులు చిత్తూరు జిల్లాలోని పలమనేరు ప్రాంతంలోకి వచ్చాయి. ఆహారం కొరత, నీరు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతూ జాతీయ రహదారులు దాటుతూ మత్యువాత పడుతున్నాయి. అందులో భాగంగానే బుధవారం జరిగిన రోడ్డుప్రమాదంలో మూడు ఏనుగులు మతి చెందాయి. కేంద్ర ప్రభుత్వం కౌండిన్య చార్జి పథకానికి నిధులు ఇవ్వడం ఆపేసింది. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం మానేసింది. దీంతో ఈ అటవీ ప్రాంతంలో కనీస వసతులు కరువయ్యాయి. వెదురు, కలబంద, అవిశ, రావి, మర్రి తదితర ఏనుగుల ఆహారచెట్లు వెతికినా కనబడని పరిస్థితి. ప్రధాన ఆహారమైన చెట్లు లేకపోవడంతో అభయారణ్యంలో గజరాజులకు ఆయువు లేకుండా పోయింది.

ఒకప్పుడు గజరాజులకు అభయమిస్తున్న అడవి పాలకుల నిర్లక్ష్యం కారణంగా భయంతో బతకాల్సిన దుస్థితి నెలకొంది. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అటవీవిస్తీర్ణం పెంచి జీవవైవిధ్యాన్ని రక్షిస్తామంటూ ప్రగల్భాలు గుప్పిస్తున్నాయి తప్ప ఏనుగుల రక్షణకు మౌలిక వసతులకు తగిన నిధులు కేటాయించి ఏనుగుల రక్షణకు పూనుకోకుండా జీవవైవిధ్యానికి ప్రమాదం దాపిరిస్తుంది. అటవీశాఖ లెక్కల మేరకు 66 ఏనుగులు కౌండిన్య అరణ్యంలో జీవిస్తున్నాయని చెబుతున్నారు. కుప్పం, పలమనేరు నియోజకవర్గ పరిధిలో విద్యుదాఘాతం, రోడ్డు ప్రమాదం 22ఏనుగులు మత్యువాత పడ్డాయి. రోజురోజుకు వాటి సంతతి అంతరించిపోతుంది. ఏనుగుల బ్రతుకుపోరాటాన్ని సాగిస్తున్నాయి. కౌండిన్య చార్జి పథకానికి కేటాయించిన నిధులు పక్కదారి పట్టడంతో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయింపు నిలుపుదల వేసిందని ప్రజాసంఘాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. ఏది ఏమైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం నిర్లక్ష్యం ఏనుగులు బలవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇకనైనా పాలకులు అటవీ శాఖ అధికారులు దష్టిపెట్టి కౌండిన్య అభయ అరణ్యంలో ఏనుగులకు ఆహారం నీరు వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

పలమనేరు సమీపంలోని జగమర్ల అటవీ ప్రాంతం నుంచి రోడ్డు దాటుతున్న ఏనుగులను కూరగాయల లగేజీతో వస్తున్న ఐచర్ వాహనం ఢీకొంది. ఈప్రమాదంలో మూడు ఏనుగులు మరణించాయి. రోడ్డు దాటుతున్న ఏనుగులను వేగంగా వస్తున్న వాహనం ఢీకొనడంతో ఓ ఏనుగు రోడ్డుకు అవతల వైపు ఎగిరిపడగా, రెండు గున్న ఏనుగులు క్రాష్ బ్యారియర్స్‌కు బలంగా ఢీకొనడంతో మరణించాయి. వాహనాన్ని వదిలి డ్రైవర్ పరాయ్యాడు. తిరుపతి- బెంగళూరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు, పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి ఏనుగులను పోస్టుమార్టం నిమిత్తం గాంధీనగర్‌లోని అటవీ ప్రాంతానికి తరలించారు. కౌండిన్య అభయార్యణము నుంచి రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగినట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు.

మూడు ఏనుగుల చనిపోవడం దురదష్టకరం
- డీఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి

బుధవారం రాత్రి 10గంటలకు ఐచర్ వాహనం ఢీకొని మూడు ఏనుగులు మతి చెందడం బాధాకరం. అందులో ఒక ఆడ ఏనుగు రెండు గున్న ఏనుగులు ఉన్నాయి. సమాచారం తెలిసిన వెంటనే మా సిబ్బంది అక్కడ చేరుకొని పర్యవేక్షించారు. డ్రైవర్ సంఘటన తర్వాత పారిపోవడం జరిగింది. ఎలిఫెంట్ జోన్ అని సూచిక బోర్డులు ఏర్పాటు చేసినా కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదం జరుగుతున్నాయి. అదేవిధంగా నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి ఏనుగులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా క్రాసింగ్ జరిగేటట్లు చర్యలు తీసుకుంటాం.

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- ఉమాపతి నాయుడు
ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు

ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గత కొన్నేళ్లుగా జిల్లా అధికారులకు, మంత్రులకు జిల్లా కలెక్టరుకు అనేకసార్లు రైతుసంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇకనైనా ఏనుగులను ప్రమాదాల భారి నుంచి కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

చనిపోయిన ఏనుగులను పోస్టుమార్టం చేస్తున్న తిరుపతి నుంచి వచ్చిన వెటర్నరీ డాక్టర్లు

ఎందుకు వెనుకబడుతున్నారు..

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: కలెక్టర్

ఎ ఎన్ఆర్ఈజిఎస్ పనులపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో జిల్లాలో కొన్ని మండలాలు లేబర్ బడ్జెట్‌లో వెనుకబడి ఉండడంపై ఏపిఎంల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అసహనం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి వర్చువల్ విధానంలో అన్ని మండలాల ఎంపిడిఓలు, ఏపిఓలు, ఎంఈఓలు, సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులతో ఎన్ఆర్ఈజిఎస్ పురోగతి, నాడు- నేడులో భాగంగా ఐఎఫ్‌బి ప్రిపరేషన్, గడప గడపకు మన ప్రభుత్వంలో పురోగతి, ఎంపి ల్యాడ్స్ సంబంధించిన పురోగతిపై సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో కలసి కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి ఏపిఓలు, క్షేత్రస్థాయిలో తగినంత సిబ్బంది ఉన్నప్పటికీ ఉపాధి పనిదినాల కల్పనలో కొన్ని మండలాలు మెరుగైన స్థానంలో ఉండగా తగినంత సిబ్బంది కలిగిన మండలాలు కూడా వెనకబడి ఉండడం, ఏపిఓలు ఉపాధి పనుల కల్పన, పనిదినాల పెంపు తదితర అంశాలపై శ్రద్ధ పెట్టకపోవడం గురించి అసహనం వ్యక్తం చేశారు. ఎంపిడిఓలు ఉపాధి పనిదినాల పెంపునకు సంబంధించి వారి మండల పరిధిలో ఏ పంచాయతీలో సమస్యలు ఉన్నాయో గుర్తించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు. నాడు నేడుకు సంబంధించి ఐఎఫ్‌బి ప్రిపరేషన్‌లో భాగంగా రెండవ విడత నాడు-నేడులో మంజూరైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓలు సమన్వయం చేసుకుని సోమవారం లోపు ఈ పనులను పూర్తిచేయాలన్నారు. రెండవ విడత నాడు- నేడు పనులు జరుగుతున్న పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధించి ఎటువంటి సమస్య వచ్చినా ఎంఈఓలు పూర్తి భాద్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎంపి ల్యాడ్స్‌కు సంబంధించి మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి ఎస్ఈలు చంద్రశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, హౌసింగ్ పిడి పద్మనాభం, డ్వామా పిడి గంగా భవానీ, సిపిఓ ఉమాదేవి, డిపిఓ లక్ష్మి, సమగ్ర శిక్ష ఏపిసి వెంకట రమణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, డిఆర్డిఏ ఏపిఎం రవి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా వార్డు కార్యదర్శుల బదిలీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలోని వార్డు కార్యదర్శుల బదిలీల ప్రక్రియ గురువారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు బదిలీల ప్రక్రియను నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ కేటగిరీల కింద బదిలీల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వార్డు కార్యదర్శులు నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకొని కౌన్సిలింగ్‌కు హాజరయ్యారు. ఏ కార్యదర్శులకు, ఏ కేటగిరీల కింద బదిలీల ప్రక్రియ చేపడుతున్నారని నిబంధనలను తెలియజేశారు. కౌన్సిలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నగర, పురపాలక కమిషనర్లు, అనంతపురం రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారుల సమక్షంలో ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించారు. వార్డు కార్యదర్శులవారీగా నిర్దేశించిన కేటగిరిలో కౌన్సిలింగ్ ప్రక్రియ సాఫీగా పూర్తి చేశారు. గురువారం కౌన్సిలింగ్ ప్రక్రియలో విభజనకు పూర్వం చిత్తూరు జిల్లా పరిధిలోని వార్డు అడ్మిన్ కార్యదర్శులు 13, ప్రణాళిక కార్యదర్శులు 16, అమినిటీ కార్యదర్శులు 14, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ 16, వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్యదర్శులు 18, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు 12 చొప్పున మొత్తం 89కార్యదర్శులు హాజరయ్యారు. నగరి కమిషనర్ వెంకటరామిరెడ్డి, శ్రీకాళహస్తి కమిషనర్ బాలాజీ, అనంతపురం ఆర్డీ కార్యాలయ అధికారులు హనీఫ్, ఇలియాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్ కుమార్‌రెడ్డి, డీఈ నాయక్, సూపరింటెండెంట్ రామాంజనేయులు, ఆర్డీటిపిఓ మధు, డీటీసీపీఓ సుదర్శన్, సహాయ కమిషనర్ గోవర్ధన్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, పలమనేరు, పుంగనూరు పురపాలక అధికారులు పాల్గొన్నారు.

వార్డు కార్యదర్శుల బదిలీల ప్రక్రియలో కమిషనర్ అరుణ

'ఐసిడిఎస్' కు బడ్జెట్ పెంచాలి

జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల ఆందోళనలు

చిత్తూరు సిడిపిఒకు వినతిపత్రం అందిస్తున్న జిల్లా నాయకురాలు షకీల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఐసిడిఎస్ బడ్జెట్ తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని అంగన్వాడీల ధర్నాలు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రాజెక్టు కార్యాలయం దగ్గర జరిగిన ఆందోళనలో జిల్లాలో వందలాది మంది అంగన్వాడీలు పాల్గొన్నారు. కుప్పం నుండి నగర వరకు 12ప్రాజెక్టుల వద్ద అంగన్వాడీలు ఆందోళన చేశారు. ఐసిడిఎస్ పరిరక్షణ కోసం అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అమలు చేయాలని ధర్నాలు జరిగాయి. ధర్నాలో పాల్గొన్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మినీ వర్కర్ల అందరికీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, ప్రధాన కార్యదర్శి షకీల అభినందనలు తెలియజేశారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. అంగన్వాడీలకు పనిభారం పెరిగిందని, సెంటర్ల నిర్వహణకు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ కాలంలో ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలను అనేక రెట్లు పెరిగాయి కానీ పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు. రకరకాల యాప్‌లు తెచ్చి పనిభారం పెంచారని, అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్ ఎంఎస్‌కె ఎమ్మార్వో ఎండిఓ రాజకీయ నాయకులు ఇలా అనేకమంది విజిట్లు పేరుతో అంగన్వాడీలను అవమానపరుస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. కుప్పం ప్రాజెక్టులో నిరంతరం వేధింపులు అధికమవుతున్నాయని, ఉన్నతాధికారులు నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నారని, పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కూడా నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

అంగన్వాడీలకు గ్రాటివిటీ అమలుచేయాలి
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు

పలమనేరులో ధర్నా చేస్తున్న అంగన్వాడీలు, సిఐటియు నాయకులు

పలమనేరు: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నాలో భాగంగా పలమనేరు అంగన్వాడి ప్రాజెక్టు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గురువారం వారం ధర్నా చేయడం జరిగిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమన్నారు. 2017 నుండి ఇవ్వాల్సిన బిల్లులు ఒక రూపాయి కూడా ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాటివిటీ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిన అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే జూలై 10న కలెక్టరేట్ వద్ద భారీ ఎత్తున ముట్టడి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు కార్యదర్శి శ్యామల మాట్లాడుతూ వేధింపులు మానుకోవాలని, పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను హరిస్తూ అర్హులైన వారికి ప్రమోషన్ లేకుండా అనర్హులకు ఇచ్చే పరిస్థితి ఉందని, అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. నాయకులు అనిత, జీవిత, అనసూయమ్మ, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గిరిధర్ గుప్తా, సుబ్రహ్మణ్యం, అంగన్వాడీలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం : ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా, అక్రమఇసుక తదితర అంశాలపై బుధవారం పోలీస్ గెస్ట్‌హౌస్‌లో గల కాన్ఫరెన్స్ హాల్‌లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల ఇన్వెస్టిగేషన్‌లో ప్రోసిజర్ పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులకు శిక్షపడేలా కషి చేయాలన్నారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసి గంజాయి, నాటుసారా తయారీ, అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. సెబ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన గంజాయి, మాదకద్రవ్యాలు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే అక్రమమద్యం, ఇసుక ఇతర కేసులు, నాటుసారా నిర్మూలనకు చేపట్టిన చర్యలు, బౌండ్ ఓవర్ కేసులు నమోదు, ఇతర విషయాలపై సెబ్ అధికారులను ఆరా తీసి వారికి పలు సూచనలు, సలహాలు తెలియచేశారు. సెబ్ పోలీస్‌స్టేషన్లలో పెండింగు కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రోసిజర్ ప్రకారం అన్ని జాగ్రత్తలు పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులను అరెస్ట్ చేయాలన్నారు. కోర్టులో ఛార్జ్‌షీట్లు దాఖలుచేసి ముద్దాయిలకు శిక్ష పడేలా చెయ్యాలని, డ్రగ్ పెడ్లర్స్‌కు లింకై ఉన్న నిందితులను, మాదకద్రవ్యాలని సేవించే వారిని గుర్తించి తగుచర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో మహిళా పోలీసులు ద్వారా సమాచారవ్యవస్థను మరింత బలోపేతం చేసుకోని అక్రమమద్యం, గంజాయి, నాటుసారా, అక్రమ ఇసుక, నిషేధిత మత్తుపదార్థాల రవాణా, ఇతర అసాంఘిక కార్యక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేకచర్యలు తీసుకోవాలన్నారు. రెండు రాష్ట్రాలకు సరిహద్దు జిల్లా కనుక పక్కరాష్ట్రాల నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం రవాణాను అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. గంజాయి, నాటుసారా, అక్రమ మద్యం నిర్మూలనలో పోలీస్ శాఖకు అభినందనలు తెలియజేశారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి

భానుడి భగభగలు

వడగాల్పులతో జనం విలవిల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఎండలు మండిపోతున్నాయి. మే మొదటి వారం నుండీ సూరీడి సెగలు వేడి గాలులతో జనం అల్లాడిపోతున్నారు. జూన్ నెలలో రుతుపవనాల వలన వర్షాలు పడాల్సి ఉన్నా వేడి తీవ్రత మరింత పెరిగింది. ఇంటా.. బయటా.. ఉక్కపోతలతో జనం అల్లాడిపోతున్నారు. అత్యవసరమైతే తప్ప ఇంటి నుండీ భయటకు వచ్చేందుకు జనం సాహశించడం లేదు. ద్విచక్రవాహనాల్లో సమీప ప్రాంతాలు మినహా దూర ప్రాంతాలకు ప్రయాణించాలంటే ఆటోలు, బస్సులు, కార్లులో ప్రయాణాలు సాగిస్తున్నారు. మండిపోతున్న ఎండల్లో ఇండ్లకే పరిమితం కావాల్సి వస్తోంది. మరోవైపు ఎండతీవ్రత పెరగడంతో శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. కూలర్లు, రిఫ్రిజిటేర్లు కోనుగోలు పెరిగాయి. విద్యుత్‌వాడకం పెరగడంతో మే, జూన్ మాసాల్లో విద్యుత్ బిల్లులు సాధారణం వచ్చే బిల్లు కంటే రెండింతలు పెరిగింది. మార్చి, ఏప్రిల్ మాసాల్లో నెలసరి విద్యుత్ బిల్లు రూ.300లు వస్తే మే, జూన్ మాసాల్లో రూ.600లకుపైగా వచ్చింది. చిత్తూరులోని రామ్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న రజక వృత్తిదారుడు నాగరాజకు మే మాసం కరెంట్ బిల్లు రూ.700లు వచ్చింది. వీరి ఇంట్లో రెండు ఫ్యాను, నాలుగు బల్బులు మినహా విద్యుత్ నడిచే ఇతర వస్తువులు ఏవీ లేవు ఒక్క సారిగా గతంలో నెల వారి విద్యుత్ బిల్లు రూ.300లు వచ్చేది ఒక్కసారిగా రెండింతలు పెరిగింది. ఇక ఏసీలు, కూలర్లు వాడుతున్న వారికి వేలల్లో విద్యుత్ బిల్లులోస్తున్నాయి.

బయటకు వెళ్ళే సమయాల్లో...

ఎండలు మండిపోవటంతో వేడిగాలులు కొనసాగుతున్నాయి. తగిన జాగ్రత్తలు తీసుకొని బయటకు వెళాలని వైద్యులు సూచిస్తున్నారు. బయట తిరిగేవారికి ఎంత నీరు తాగుతున్నా దాహం తీరుని పరిస్థితి. ఇక ద్విచక్రవాహనదార్లు కొందరు వడదెబ్బకు గురికాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆటోపై కప్పుపై పట్టలు కప్పి ప్రయాణికులు చల్లాగా ప్రయాణం చేసేలా జగ్రత్తలు తీసుకుంటున్నారు. వివిధ పనుల నిమిత్తం దూరప్రాంతాలకు వెళ్ళేవారు మండితున్న ఎండలకు దృష్టిలో ఉంచుకొని దూరప్రయాణాలు వాయిదా వేసుకుంటున్నారు. పాఠశాలలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఒంటిపూట బడులు నడుస్తున్నాయి. ఉపాధి పనులు చేసేవారు ఉదయాన్నే వెళ్లి ఎండ తీవ్రత పెరిగేలోపే పనులు ముగించుకొని ఇల్లు చేరుకుంటున్నారు. వ్యవసయా పనులు చేసే వారు ఉదయాన్నే వెళ్లి పనులు మునిగించుకొని ఎండతీవ్రత పెరగక ముందు ఇల్లు చేరకుకుంటున్నారు. మరోవారం రోజులపాటు జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందనే వాతావరణ హెచ్చరికలతో జిల్లా యంత్రాగం అప్రమత్తమైంది. జిల్లాలోని అన్ని పిహెచ్‌సి, సిహెచ్‌సి సెంటర్లలో ఓఆర్ఎస్ ఫ్యాకెట్లను అందుబాటులో ఉంచారు. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యఆరోగ్యశాఖ సూచిస్తోంది. వడదెబ్బ సోకిన వ్యక్తులను సమీప ప్రభుత్వ వైద్యశాలలకు తీసుకోవాలని సూచిస్తోంది.

జిల్లాలో ఉష్ణోగ్రతల వివరాలు

జిల్లాలో బుధవారం గరిష్టంగా కార్వేటినగరంలో 40.0, నింద్రలో 40.0డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే శ్రీరంగరాజపురంలో 39.7, తవణంపల్లెలో 39.0, గంగాధరనెల్లూరులో 38.7, వెదురుకుప్పంలో 38.6, విజయపురంలో 38.6, చిత్తూరులో 38.4, చౌడేపల్లిలో 38.4, యాదమరిలో 38.1, నగరిలో 38.0, పాలసముద్రంలో 38.0, గుడిపాలలో 37.9, పూతలపట్టులో 37.4, బంగారుపాళ్యంలో 37.2, సదుంలో 36.7, బైరెడ్డిపల్లెలో 36.6, పెద్దపంజాణిలో 36.3, రొంపిచెర్లలో 36.2, గంగవరంలో 36.1, పుంగనూరులో 36.0, పలమనేరులో 35.8, పెనుమూరులో 35.8, వి.కోటలో 35.8, సోమలలో 35.7, ఐరాలలో 35.5, పులిచెర్లలో 35.1, కుప్పంలో 34.6, గుడుపల్లెలో 33.3, రామకుప్పంలో 32.3, శాంతిపురంలో 32.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యింది.

ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలోని దిశ పోలీస్‌స్టేషన్‌లో ఔట్ సోర్సింగ్ డ్రైవర్స్ ఖాళీలను భర్తీ చేసే ప్రక్రియ బుధవారం ప్రశాంత్‌నగర్‌లోని డిస్ట్రిక్ట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించారు. జిల్లా ఎస్పీ వై.రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్ పర్యవేక్షణలో, కమిటీ సభ్యులు ట్రాఫిక్ డిఎస్పీ విష్ణు రఘువీర్, డిటిసి ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, ఆర్ఐ మధు, జిల్లా పోలీస్‌ఆఫీస్ దస్తగిరి నేతృత్వంలో రెండవ రోజున 100మందికి డ్రైవింగ్, మెకానికల్, ట్రాఫిక్ సిగ్నల్స్‌పై ఓరల్ పరీక్ష నిర్వహించారు. ఇందులో 60మంది హాజరై డ్రైవింగ్ స్కిల్ టెస్ట్‌లో పాల్గొన్నారు. వీరికి డ్రైవింగ్ టెస్ట్‌తో పాటుగా మెకానికల్ స్కిల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన ఉందా.. లేదా అనే దానిపై కూడా ట్రాఫిక్ చిహ్నాలు చూపిస్తూ ఓరల్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌తో పాటు డిటిసి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ ఎంటిఓ మధు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులు 'హెల్త్ స్కీం' సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో 2023- 2024 రెండు సంవత్సరాల కాలపరిమితితో నూతనంగా అక్రిడిటేషన్ సౌకర్యం పొందిన జర్నలిస్టులు 2023- 24 ఆర్థిక సంవత్సరానికి వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా అక్రిడిటేషన్ కార్డు పొందిన వర్కింగ్ జర్నలిస్టులందరూ వెబ్‌సైట్ ద్వారా 2703- 0802- 003 కింద బ్యాంకు ఖాతా నెంబర్ 8342-00-120-01-03-001-001 పద్దుకు రూ.1,250లు చెల్లించి 31.3.2024 వరకు ఈ పథకం ద్వారా లబ్ధి పొందే అవకాశం వుందని తెలిపారు. ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజనల్ చలానా, గతంలో జారీ చేసిన హెల్త్‌కార్డు జిరాక్స్, ప్రస్తుత అక్రిడేషన్ కార్డు జిరాక్స్ కాపీలను జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం ప్రీమియం రూ.2,500లు కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ.1,250లు ప్రభుత్వం వాటా రూ.1,250లుగా ఉంటుందని తెలిపారు. జర్నలిస్ట్ హెల్త్‌స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ.2 లక్షల వరకు విలువ చేసే వైద్యసేవలు ఉచితంగా అందుతాయన్నారు. ఇలా సంవత్సరకాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్‌స్కీమ్ ద్వారా ఎంప్లాయిస్ హెల్త్‌స్కీమ్ తరహాలో జర్నలిస్టులు వైద్యసేవలు పొందవచ్చున్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్‌స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

రెండు దశాబ్దాల సమస్యకు పరిష్కారం

మంత్రి చొరవతో మురుగు సమస్యకు మార్గం సుగమం

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధి కీళపట్టు మెయిన్‌రోడ్డులో రెండు దశాబ్దాలుగా ఉన్న మురుగునీటి సమస్యకు మంత్రి చొరవతో పరిష్కారం లభించింది. కీళపట్టు ప్రధాన మార్గంలో మురుగునీరు వెళ్లేందుకు సరైన మార్గం లేక స్తంభించిపోతూ వర్షాకాలంలో రోడ్డుపైకి మురుగునీరు ప్రవహించేది. సుదీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను స్థానికులు మంత్రి దష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆమె సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపారు. పరిష్కరానికి కావలసిన చర్యలు చేపట్టాలంటూ అధికారులకు ఆదేశాలిచ్చారు. సమస్య పరిష్కరానికి చేపట్టివలసిని చర్యలు అందుకు కావలసిన ఎస్టిమేట్లు వేసుకున్న అధికారులు అత్యంత వేగంగా ఆ ప్రక్రియలను ముగించి సాధారణ నిధుల ద్వారా రూ.8లక్షలు మంజూరు చేశారు. గురువారం ప్రధాన రహదారిలో కాలువ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కారణంగా ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలు ఆపేశారు. గురువారం నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పీజీనీలమేఘం, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి పరిశీలించారు. ఇరవై రోజుల్లోపు కాలువ నిర్మాణం, కల్వర్టు, రోడ్డు పనులు పూర్తిచేసి రాకపోకలకు సౌకర్యం కల్పిస్తామని వారు తెలిపారు. ఎంత వర్షం వచ్చినా, మురుగు ప్రవహించినా సమస్య ఉండదన్నారు. డీఈ నరేష్, అధికారులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఏజెన్సీని రద్దు చేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లకు ప్రతినెలా జీతం సక్రమంగా ఇవ్వకపోగా, గత పది రోజులుగా క్లాప్ ఆటోలకు పెట్రోల్ పట్టించకపోవడంతో వారు ప్రజల వద్ద చెత్త సేకరించడానికి వార్డులకు వెళ్లలేకపోయారని దీంతో నగరంలో చాలా ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నాయని ఏఐటియుసి నాయకులు నాగరాజు, మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు విసి.గోపీనాథ్ తెలిపారు. వారు మాట్లాడుతూ క్లాప్ ఆటో డ్రైవర్లకు గత రెండు నెలలు జీతాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బకాయి జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. యూనియన్ నాయకులు అజీమ్ బాష, గిరిబాబు, హేమచంద్ర, పద్మ్వ, మురుగన్, చిరంజీవి పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా అందజేత

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీలో బండిఈశ్వర్‌రెడ్డి గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపిపి బట్టే రమణ సుబ్రమ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి రితేష్, వెల్ఫేర్ గణేష్, అజయ్, మాజీ సర్పంచ్ ఎం.శ్యామలమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి వైఎస్సార్ బీమా ద్వారా రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

ప్రభుత్వ బడుల్లోనే భవిష్యత్తుకు పునాదులు

ప్రజాశక్తి- పెనుమూరు: జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పెనుమూరు మండలం ఉగ్రానంపల్లె జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు గురువారం నగదు బహుమతి అందించారు. పాఠశాల హెచ్‌ఎం మంజుల ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఐరాల మురళి కుమార్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల టాపర్‌గా నిలిచిన ఐ.చస్మితరెడ్డికి రూ.3 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జి.విష్ణు ప్రియకు రూ.2 వేలు, తతీయ స్థానంలో నిలిచిన ఎన్.పూజితకు వెయ్యి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలమనేరు: మండలంలోని టికెసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పలమనేరు నియోజకవర్గంలో మండల విద్యాశాఖాధికారిని పి.లీలరాణి ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ పరీక్షలలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15000లు, సెకండ్ వచ్చిన వారికి రూ.10000లు, మూడవ బహుమతి రూ.5000లు నగదు పురస్కారం, మెరిట్ సెర్టిఫికేట్, మెడల్ ఇచ్చి విద్యార్థులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులను సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీవివాసులు, మునిసిపల్ ఛైర్మన్ పవిత్ర మురళీకష్ణ, మార్కెట్ కమిటీఛైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, ఎంపీపీ రోజా, ఏరియా ఆసుపత్రి చైర్మన్ చెంగారెడ్డి, ముజ్జు, వార్డు కౌన్సిలర్ మురళీకష్ణ, జడ్పిటిసి మల్లికా రంగనాథం, ఎంపీడీవో విద్యాసాగర్, కళాశాల ప్రిన్సిపాల్ కన్నయ్య పాల్గొన్నారు.

శాంతిపురం: విద్యావ్యవస్థలో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని ఎంపీపీ కే.వసుంధర కోదండ రెడ్డి, జెడ్పిటిసి ఎస్.శ్రీనివాసులు అన్నారు. మండలపరిధిలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో గురువారం నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో వారు అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, తుమ్మిశి సర్పంచ్ చెంగమరాజు, ఏపీ ఆదర్శ పాఠశాల ఎస్ఇసి చైర్మన్ మంజునాథ్, ప్రిన్సిపాల్ ఎండికెవి.లత పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని గుండిగల్లు ఉన్నత పాఠశాలలో గురువారం స్థానిక సర్పంచ్ రమణ ఆధ్వర్యంలో పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుకను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం 10 తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి మొదటి స్థాయిలో నిలిచిన రమాదేవికి రూ.3వేలు, ద్వితీయ స్థానం సాధించిన కళ్యానికి రూ.2వేలు, మూడోస్థానంలో నిలిచి అనూషకు వెయ్యిరూపాయలు ప్రోత్సాహక బహుమతిని అందించారు. ప్రధానోపాధ్యాయులు గున్నమయ్య, ఉపాధ్యాయులు కష్ణమూర్తి, ప్రసాద్, టి.సుబ్రమణ్యం, పాఠశాల కమిటీ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి- చౌడేపల్లి: మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. గురువారం స్థానిక బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం, అలాగే ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ముకుంద, సుబ్రమణి, రాజేంద్ర, వెంకటరమణ, రాజేష్, శివప్రసాద్, ఈశ్వర్, వెంకటరమణ, బాబు పాల్గొన్నారు.

రంగాపురంలో 'జన భాగీదారి'

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలోని రంగాపురం అంగన్వాడీ సెంటర్‌లో గురువారం జనభాగీదారీ కార్యక్రమాన్ని అంగన్వాడీ వర్కర్ చిలకమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ నయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో ఎన్నడూ లేనివిధంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యత కలిగిన పౌష్టికాహారాన్ని పిల్లలకు గర్భవతులు అందిస్తున్నారని, ఈ సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగంచేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ నాగమణి, వార్డు కన్వీనర్ అక్బర్, అంగన్వాడీ హెల్పర్ పరిమళ, వాలంటరీ యోజోవతి పాల్గొన్నారు.

'డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్' అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలుగు రాష్ట్రం అవతరించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని, ఇందులో భాగంగా గురువారం డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వలన కలిగే నష్టాలను విద్యార్థులు తెలుసుకోవాలని, మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యతు కోల్పోకుండా వాటికి దూరంగా ఉండాలన్నారు. ర్యాలీలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యారులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీఓగా తాజ్‌మస్రూర్



ప్రజాశక్తి- గంగవరం: గంగవరం మండల పరిషత్ అభివద్ధి అధికారిగా ఎస్.తాజ్ మస్రూర్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా, మదనపల్లి ఇంచార్జి ఎంపీడీఓగా పనిచేస్తున్న ఈయన ఉద్యోగోన్నతిపై గంగవరం ఎంపీడీఓగా చిత్తూరు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా వేగవంతంగా అమలు చేయడానికి కషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత కల్పించి విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఎంపీడీఓకు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించండి

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు : ప్రభుత్వ హైస్కూల్స్, జూనియర్ కాలేజ్‌ల్లో విద్యార్థులను చేర్పించడానికి ప్రజాప్రతినిధులు, టీచర్లు కషి చేయాలని డీఈవో విజయేంద్రరావు అన్నారు. స్థానిక హైస్కూల్లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాశాఖ అభివద్ధి కోసం భారీఎత్తున ప్రణాళికలు రూపొందించి కార్పొరేట్ కళాశాలకు సమానంగా విద్యను బోధించేందుకు ఉన్నత విద్యావంతులైన అధ్యాపక సిబ్బందిని నియమించారని అన్నారు. కార్పొరేట్ కళాశాల కన్నా ఎంతో అనుభవమైన ఉపాధ్యాయ బందం ఆధునిక వసతులతో జూనియర్ కళాశాలలు ప్రవేశాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈఅవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ హైస్కూల్స్, జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు వేలాది రూపాయల ఫీజులను దండుకొని అనుభవం లేని ఉపాధ్యాయులను ఏర్పాటు చేశారని దీన్ని గమనించి విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో ఉచిత బోధన కోసం మరింత విస్తత ప్రచారం చేసి ఎక్కువ ప్రవేశాలు జరిగే విధంగా కషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాజేంద్రన్, హెచ్.ఎం. హేమలత, పలువురు టీచర్లు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక పాల దిగుబడి

పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ ప్రభాకర్

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: పాడి రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే అధిక పాల దిగుబడి సాధ్యమని చిత్తూరు జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ ప్రభాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నెల్లెపల్లి పంచాయతీ కొత్తూరులో గొర్రెలు, మేకల్లో వచ్చే నట్టలవ్యాధి నివారణ కోసం టీకాలు అందజేశారు. ఈ కార్యక్రమం ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని రైతులందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పశువుల్లో తరచూ వచ్చే వ్యాధుల పట్ల రైతులు అవగాహన పెంచుకొని వాటి నివారణ చర్యలు చేపట్టి ఎక్కువ పాడి దిగుబడి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీంద్రారెడ్డి, ఎట్టేరి వెటర్నరీ డాక్టర్ నాగాంజనేయులు, వైస్‌ఎంపీపీ బేబీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం చేయండి



ప్రజాశక్తి- కార్వేటినగరం: పభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు అందించిన పక్కా గహాలను వేగవంతంగా నిర్మాణాలు పూర్తిచేసి జూలైలో జరిగే సామూహిక గహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీవో మోహనమురళీ తెలిపారు. గురువారం కొటార్యేడు సచివాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ప్రతి పేదవాడికీ నివాసాలు తప్పనిసరిగా నిర్మించాలనే ఉద్దేశంతో స్థలాలతో పాటు, గహనిర్మాణాలను చేపడుతోందన్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గహనిర్మాణాలను పూర్తి చేసుకోనేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శీలారాణి, ఈపీఆర్ లక్ష్మీపతి, కార్యదర్శి వాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: న్యాయ పరమైన చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఉద్యాన భవనంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళికష్ణ, పశు సంవర్ధక శాఖ జెడి ప్రభాకర్, పట్టు పరిశ్రమశాఖ జెడి శోభారాణి, ఎపిఎం ఐపి పిడి రమణారెడ్డి, ఉద్యాన శాఖ ఏడి.కోటేశ్వరావులతో కలసి ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో రైతులకు పొందుపరిచిన హక్కులు, చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు అభివద్ధి చెందుతూ చుట్టుపక్కల రైతులను అభివద్ధి చేయాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేసే సంక్షేమ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ, అనుబంధశాఖ అధికారులు రైతులకు సూచించే సలహాలు, సూచనాలను పాటించి అధిక దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందాలన్నారు. ప్రధాన పంటలతో పాటు చిరుధాన్యాలు పంటలపై రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా రైతులు ఉచితంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు. రైతు భరోసా, పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి పంటలు పెట్టుబడికి రూ. 13,500 నేరుగా రైతు బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో తొమ్మిది వేల హెక్టార్లలో చిరుధాన్య పంటలను పండించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వరి వేరుశనగ పంటలతో పాటుగా చిరుధాన్య పంటలు వేసుకుంటే రైతులు అదనంగా ఆదాయం వస్తుందన్నారు. పశుసంవర్ధక శాఖ జెడి మాట్లాడుతూ ఆవులు ఎద్దులు, గొర్రెలు, మేకల నట్టల నివారణ కార్యక్రమం జిల్లాలో ఈనెల 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, రైతులందరూ దీని ఉపయోగించుకోవాలన్నారు. ఉద్యానశాఖ సహాయ సంచాలకులు మాట్లాడుతూ జిల్లాలో 72వేల హెక్టార్లలో వివిధరకాల పండ్ల తోటలు పెంపకం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పండ్ల తోటలు పెంపకంలో భాగంగా 300 ప్యాకేజ్ హౌస్‌లను రైతు నిర్మాణం నిర్మించుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీఎంఐపి పిడి మాట్లాడుతూ జిల్లాలో 7000 హెక్టార్లలో సూక్ష్మ సేద్యం చేయాలని లక్ష్యం కాగా ఇప్పటికే జిల్లాలోని ఆర్‌బికేల ద్వారా 10,500 హెక్టార్లలో సూక్ష్మ సేద్యం చేసుకునేందుకు రైతులు ఆర్‌బికె ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. పట్టుపరిశ్రమశాఖ జెడి మాట్లాడుతూ పట్టుసాగు చేసే ఎస్సీ,ఎస్టీ రైతులకు 90శాతం రాయితీ అందజేయడం జరుగుతుందన్నారు. పట్టుసాగు ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని, రైతులకు సూచించారు. జిల్లాలో 2 వందల గ్రామాలలో పట్టుసాగుకు సంబంధించి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ పర్యవేక్షకులు రాఘవులు, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రియురాలి హత్య.. ప్రియుడి అరెస్టు

ప్రజాశక్తి-కేవీబీపురం: ప్రేమించిన ప్రియురాలిని హత్యచేసి ప్రియుడు అరెస్టయిన సంఘటన కేవీబీపురం మండలంలో గురువారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. రాయిపేడు గ్రామానికి చెందిన ఆనంద్(30) ఫొటోగ్రాఫర్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి కొన్నేళ్ల క్రితం మునిలక్ష్మి అనే అదే గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహమైంది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన సంధ్య(28) అనే వివాహితను ప్రేమించాడు. ఆమెను సైతం వివాహం చేసుకుని అదే గ్రామంలో పక్కవీధిలోనే కాపురం పెట్టించాడు. గత కొద్దిరోజులుగా సంధ్య, ఆనంద్‌లు తరచూ గొడవలు పడుతూ ఉన్నారు. గురువారం ఇద్దరూ గొడవ పడ్డారు. ఈ క్రమంలో ఏమి జరిగిందో.. సంధ్య శవమై కనిపించింది. గొంతు వద్ద చిన్న గాయాలు ఉండటంతో సంధ్య తల్లిదండ్రులు ఆనంద్ మద్యం మత్తులో హతమార్చాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆనంద్‌ను అదుపులోకి తీసుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఎస్ఐ సునీల్ అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చీటింగ్ కేసులో ఆరుగురికి జైలు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధి శ్రీ సిటీ పారిశ్రామికవాడలోని వి.ఆర్.వి పరిశ్రమలో 2016 సంవత్సరంలో ఇనుమును చోరీ చేసి అక్రమంగా తమిళనాడుకు తరలిస్తున్న కేసులో వరదయ్యపాలెం పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఆ కేసు ఇంతకాలం దర్యాప్తు జరిగింది. గురువారం కేసు పూర్వపరాలను పరిశీలించిన సత్యవేడు న్యాయస్థానంలోని న్యాయమూర్తి ముద్దాయిలలో చెన్నైకి చెందిన హకీమ్‌బాషా (24), జాకీర్ హుస్సేన్ (32), శహుల్ హమీద్ (26) మొహమ్మద్ రఫీ (30), నాగలాపురం మండలం బీరకుప్పానికి చెందిన రామరాజు (25), సత్యవేడు మండలం మాదన్నపాలెం గ్రామానికి చెందిన చెంగయ్య (26) అనే ముద్దాయిలను దోషిగా తేలుస్తూ వారికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

ప్రజాశక్తి-ఓజిలి: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మతి చెందిన సంఘటన ఓజిలి మండల పరిధిలోని రాచపాలెం జాతీయ రహదారిలో గురువారం రాత్రి చోటు జరిగింది. నెల్లూరు వైపు నుండి సూళ్లూరుపేట వైపుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సూళ్లూరుపేటకు చెందిన వినయ్(36)ను గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో అక్కడికక్కడే తీవ్రంగా గాయపడి మతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఓజిలి ఎస్.ఐ. డి. ఆదిలక్ష్మి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మతిచెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'రాస్' అన్నదానం

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాస్ వద్ధాశ్రమంలోని వద్ధులకు జిలావారికండ్రిగా గ్రామానికి చెందిన ఎన్.సుబ్రహ్మణ్యం యాదవ్, మునిలక్ష్మి, ఎన్.హనుమంతు యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. హనుమంత్ యాదవ్, భారతి పెళ్లి రోజు సందర్భంగా అన్నదానం చేపట్టడం జరిగిందన్నారు. వద్ధులు చిన్నారులతో సమానమని, వారిని ప్రేమగా చూసుకోవాలని అన్నారు. అన్నదానంతో పాటు వివిధ రకాలైన పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసులు యాదవ్, రాస్ పర్యవేక్షకులు ప్రకాష్, వద్ధులు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధే టీడీపీ లక్ష్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని టిడిపి శాలివాహన సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ స్పష్టం చేశారు. తిరుపతి టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన బీసీ పోరుబాట చర్చావేదికలో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం శాలివాహన సమస్యలపై చర్చించామన్నారు. నియోజికవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ముఖ్య అతిథులుగా జరిగిన ఈ కార్యక్రమంలో తులసీదాస్ మాట్లాడుతూ శాలివాహనులకు ఆర్థిక భరోసాతో పాటుగా అభివృద్ధిని అందించింది టిడిపినే అన్నారు. ప్రతి శాలివాహన కుటుంబానికి ఆర్థిక సహాయం, చేతి వృత్తిదారులకు పనిముట్లు, అవసరమైన ముడి సరుకు అందించి వారి సంక్షేమానికి బాటలు వేసే దిశగా చర్యలు తీసుకుంటామని సుగుణమ్మ హామీ ఇచ్చారన్నారు. ప్రత్యేకంగా శాలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులతో శాలివాహనుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో శాలివాహన ఆరాధ్యులైన శాలివాహన చక్రవర్తి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పార్టీ కృషి చేస్తుందని, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని శాలివాహనులందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని తెలసీదాస్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శాలివాహన అధ్యక్షుడు మదానపు పోతులయ్య, తిరుపతి పార్లమెంటు బీసీ అధ్యక్షుడు సదాశివం, ఆర్‌సి. మునిక్రిష్ణ, తిరుపతి పరిశీలకులు సురేంద్ర నాయుడు, సూరా సుధాకర్, అంబూరి సిందుజ, రవికుమార్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.